# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 343 బుధవారం 11 సెప్టెంబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం విధించలేం

- హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనంపై హైకోర్టు కీలక ఆదేశాలు
- సాగర్‌లో మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చన్న హైకోర్టు
- పీవోపీ విగ్రహాలను మాత్రం తాత్కాలిక నీటి కుంటల్లో నిమజ్జనం చేయాలని ఆదేశాలు
- నిమజ్జనం విషయంలో 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచన




హైదరాబాద్

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనాలపై తెలంగాణ హైకోర్టు స్పష్టతను ఇచ్చింది. సాగర్‌లో మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చని హైకోర్టు వెల్లడించింది. పీవోపీ (ప్లాస్టర్ ఆఫ్ పారిస్)తో తయారైన విగ్రహాలను మాత్రం జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన తాత్కాలిక లేదా కృత్రిమ నీటికుంటల్లో నిమజ్జనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. నిమజ్జనం విషయంలో 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచించింది. హుస్సేన్ సాగర్‌లో గణేశ్ విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. - మిగతా 3లో

## దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర

- దేశంలోనే తెలంగాణ యంగెస్ట్.. ది ఫ్యూచర్ స్టేట్
- దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది
- గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుంది
- ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయి
- రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం
- 16వ ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. - మిగతా 3లో



## రుణభారంతో రాష్ట్రం సతమతం

- తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలి
- ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయి
- కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు
- ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి

హైదరాబాద్

తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని ఆర్థిక మంత్రి, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి - మిగతా 3లో



భూమివైపు దూసుకొస్తున్న

## భారీ గ్రహశకలం

- క్రికెట్ స్టేడియం కంటే పెద్దదంటున్న ఇస్రో చీఫ్
- 2029లో భూమికి సమీపం నుంచి ప్రయాణించనున్న అపోఫిస్ అనే గ్రహశకలం
- దీనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు చెప్పిన ఇస్రో చీఫ్ సోమనాథ్
- భూమికి పొంచివున్న ముప్పుని నివారించేందుకు ఏ దేశానికైనా సహకరిస్తామని వెల్లడి



## నిరసన చేస్తున్న 51 మంది వైద్యులకు నోటీసులు

- బెదిరింపు సంస్కృతిని ప్రోత్సహిస్తున్న అథారిటీ..!
- ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రమాదంలో పడేశారు
- కమిటీ ఎదుట తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిందేనని ఆసుపత్రి అథారిటీ నోటీసుల్లో స్పష్టం
- ఈ జాబితాలో సీనియర్ రెసిడెంట్స్, హౌస్ స్టాఫ్, ఇంటర్న్స్, ప్రొఫెసర్లు





## మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై రేవంత్ రెడ్డి అక్కసు

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం
- వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు
- రేవంత్ రెడ్డి అవసరానికి తగ్గట్టు ప్రవర్తిస్తున్నారు

మహబూబ్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. జడ్చర్లలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం.. వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు. ఇప్పుడు మీ అక్రమాలను, మాట తప్పిన తీరును, మీ మోసాలను ఎండగడుతుంటే.. యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడం చాలా విడ్డూరంగా ఉంది. రేవంత్ రెడ్డి అవసరానికి తగ్గట్టు ప్రవర్తిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఓడ దాటెదాక ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడి మల్లన్న అన్న చందంగా రేవంత్ తీరు ఉంది. - మిగతా 3లో

## మూడు నెలల్లో బీసీ కులగణన చేయాలి



- ఆ నివేదికను కోర్టుకు సమర్పించాలి
- బీసీ కులగణనపై హైకోర్టు కీలక ఆదేశాలు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ. హైకోర్టులో పిటిషన్ దాఖలు
- ఇప్పటికే సర్పంచుల పదవి కాలం ముగిసిన ఇంకా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అప్డేట్ ను ప్రభుత్వం ప్రకటించలేదు.
- కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా పలువురు కీలక నేతలు ఇప్పటికే ప్రకటన
- దసరా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్

తెలంగాణలో బీసీ కులగణన త్వరగా జరిగేలా చూడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ. హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ పై ధర్మసం విచారణ జరిపింది. పిటిషనర్ తరపు వాదనలు వినిపించారు - మిగతా 3లో



## క్లీనర్, గ్రీనర్ మొబిలిటీపై ఫోకస్

- భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు
- ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలి
- 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకం
- భారత ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చర్ సొసైటీ 64వ వార్షిక సదస్సులో ప్రధాని

# భూమివైపు దూసుకొస్తున్న భారీ గ్రహశకలం



భూగ్రహాన్ని మరో అస్టెరాయిడ్ భయపెడుతోంది. భయోత్పాతాలు సృష్టిస్తాడని ఈజిప్ట్ ప్రజలు భావించే 'అపోఫిస్' అనే దేవుడు పేరును ఈ ఆస్టెరాయిడ్‌కు పెట్టారు. ఈ గ్రహశకలం ఏప్రిల్ 13, 2029న భూమికి అత్యంత సమీపం నుంచి ప్రయాణించనుందని ఖగోళ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కాగా ఈ అస్టెరాయిడ్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అత్యంత నిశితంగా పరిశీలిస్తోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం కంటే పెద్దగా ఉన్న ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకొస్తోందని, దీనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇస్రో చీఫ్ డా.ఎస్ సోమనాథ్ వెల్లడించారు. ఈ ఆస్టరాయిడ్ పేరు 'అపోఫిస్' అని, 2029 ఏప్రిల్ 13న ఇది భూమికి అతి సమీపం నుంచి ప్రయాణించనుందని చెప్పారు.

భూమికి 32,000 కిలోమీటర్ల ఎత్తులో వెళుతుందని, అంటే భారత జియోస్టేషనరీ శాటిలైట్స్ పరిభ్రమించే కక్ష్యల కంటే దగ్గరగా ఈ ఆస్టరాయిడ్ ప్రయాణించే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

ఇక, పరిమాణం పరంగా చూస్తే ఇంత పెద్ద గ్రహశకలం గతంలో ఎప్పుడూ భూమికి ఇంత సమీపం నుంచి వెళ్లలేదని వివరించారు. ఇది భారత అతిపెద్ద విమాన వాహక నౌక అయిన ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య కంటే కూడా పెద్దగా ఉంటుందని చెప్పారు. ఈ గ్రహశకలం పరిమాణం సుమారు 340-450 మీటర్ల వ్యాసం కలిగి ఉండొచ్చని చెప్పారు. 140 మీటర్ల వ్యాసం కంటే పెద్దగా ఉన్న ఏ గ్రహశకలం భూమికి సమీపం నుంచి ప్రయాణించినా ప్రమాదకరమైనదిగా పరిగణిస్తారని సోమనాథ్ చెప్పారు.

ఒక భారీ ఆస్టరాయిడ్ మానవాళి మనుగడకు ముప్పు అని, ఆ ముప్పును ఎదుర్కొనే విషయంలో ఇస్రో క్రియాశీలకంగా ఉందని ఆయన చెప్పారు. నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్ ఆస్టరాయిడ్ 'అపోఫిస్'ను నిశితంగా పర్యవేక్షిస్తోందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో భూమికి పొంచివుండే ముప్పులను నివారించేందుకు భారత్ సిద్ధమని, ఈ మేరకు అన్ని దేశాలకు తమ సహకారం అందిస్తామని సోమనాథ్ చెప్పారు. 300 మీటర్ల కంటే పెద్దగా ఉంటే గ్రహశకలం ఖండాలను నాశనం చేసే అవకాశం ఉంటుందని, ఇక 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ వ్యాసం ఉండే గ్రహశకలాలు ఢీకొంటే భూమి వినాశనం అవుతుందని చెప్పారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."ఒక భారీ గ్రహశకలం మానవాళి అస్తిత్వానికి నిజమైన ముప్పు. ఇలాంటి ముప్పుల విషయంలో ఇస్రో అప్రమత్తంగా ఉంది. మా 'నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్' గ్రహశకలం 'అపోఫిస్'ను చాలా దగ్గరగా పర్యవేక్షిస్తోంది. మనం జీవించడానికి ఒకటే భూమి ఉంది. అందుకే భవిష్యత్‌లో భూమికి ఎదురయ్యే ముప్పుల ఎదుర్కొనే విషయంలో భారత్ అన్ని దేశాలతో కలిసి పని చేస్తుంది. సహకరిస్తుంది" అని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడించారు. కాగా అపోఫిస్ గ్రహశకలాన్ని శాస్త్రవేత్తలు తొలిసారి 2004లో గుర్తించారు. భూమికి అతి సమీపం నుంచి ప్రయాణించనుండడంతో శాస్త్రవేత్తలు దీనిని జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆస్టెరాయిడ్ గమనాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. భూమిపై దీని ప్రభావం ఏవిధంగా ఉండబోతోందనేదానిపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. అయితే ఈ ఆస్టెరాయిడ్ భూమిని తాకకపోవచ్చునని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

# నిరసన చేస్తున్న 51 మంది వైద్యులకు నోటీసులు




ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి యాజమాన్యం 51 మంది వైద్యులకు నోటీసులు జారీచేసింది. బుధవారం విచారణ కమిటీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రమాదంలో పడేశారని.. బెదిరింపు సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని.. పని వాతావరణాన్ని పాడు చేశారంటూ నోటీసుల్లో పేర్కొంది. కమిటీ ఎదుట తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిందేనని ఆసుపత్రి అథారిటీ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఆర్‌జీ కర్ హాస్పిటల్ ప్రత్యేక కౌన్సిల్ కమిటీ నిర్ణయం ప్రకారం 51 మంది వైద్యులను విచారణ కమిటీ పిలిపించే వరకు ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు. నోటీసులపై ఆసుపత్రి ప్రిన్సిపాల్ సంతకాలు చేశారు. కాలేజీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధం విధించినట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ జాబితాలో సీనియర్ రెసిడెంట్స్, హౌస్ స్టాఫ్, ఇంటర్న్స్, ప్రొఫెసర్లు ఉన్నారు. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య అనంతరం ఆగస్టు 9 నుంచి జూనియర్ వైద్యులు నిరసన చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన ఘటన ఈ ఘటన దేశవ్యాప్తంగా దుమారం రేగడంతో పాటు పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. పశ్చిమ బెంగాల్‌లో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు ఆర్‌జి కర్ ఆసుపత్రిలో మరణించిన వైద్యుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తమ 'వర్క్ సమ్మె' కొనసాగుతుందని చెప్పారు. అయితే మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా విధుల్లో చేరాలని వైద్యులను సుప్రీంకోర్టు ఆదేశించింది. వైద్యులు విధుల్లో చేరకుంటే వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఈ మేరకు సోమవారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఈ కేసు దర్యాప్తుపై స్టేటస్ రిపోర్టును సుప్రీంకోర్టులో సమర్పించింది. బెంగాల్ ప్రభుత్వం స్టేటస్ రిపోర్టును కూడా కోర్టులో దాఖలు చేసింది. వైద్యులు పనిచేయక 23 మంది మరణించారని అందులో పేర్కొన్నారు. విచారణ అనంతరం కోర్టు సీబీఐని కొత్త స్టేటస్ రిపోర్టును కోరింది. విచారణ సంస్థకు కోర్టు వారం రోజుల గడువు ఇచ్చింది. అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు సెప్టెంబర్ 17కి వాయిదా వేసింది.

## ఎన్నికల ప్రచారం కోసం ఎంపీకి తాత్కాలిక బెయిల్



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని బారామల్లా నియోజక వర్గం ఎంపీ షేక్ రషీద్ అలియాస్ ఇంజనీర్ రషీద్‌కు ఢిల్లీ పాటియాలా హౌస్ కోర్టు మంగళవారంనాడు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం అక్టోబర్ 2వ తేదీ వరకూ ఆయనకు బెయిల్ ఇచ్చింది. గడువు పూర్తి కాగానే ఆయన ఎన్‌ఐఏ ముందు లొంగిపోవాల్సి ఉంటుంది. రషీద్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2017లో ఎన్‌ఐఏ అరెస్టు చేసింది. 2019 నుంచి ఆయన తీహార్ జైలులో ఉంటున్నారు. కశ్మీర్‌లోని ఉగ్రవాద సంస్థలు, వేర్పాటువాదులకు ఉగ్రనిధులు అందజేశారన్న ఆరోపణలపై కశ్మీర్ వ్యాపారి జహూర్ వతలిని అరెస్టు చేసి విచారణ జరిపినప్పుడు రషీద్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో కశ్మీర్ వేర్పాటువాద నేత యాసిన్ మాలిక్, లష్కరే తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ చీఫ్ సైయద్ సలాహుద్దీన్ సహా పలువురి పేర్లను ఛార్జిషీటులో ఎన్‌ఐఏ చేర్చింది. కాగా, రషీద్ ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ఓడించారు.

# క్లీనర్, గ్రీనర్ మొబిలిటీపై ఫోకస్




స్వచ్ఛమైన, పర్యావరణహిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టిసారించాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. భారత ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చర్ సొసైటీ 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

## మోదీ శివలింగంపై తేలు.. శశిథరూర్ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు స్టే



**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని 'శివలింగంపై తేలు' అంటూ 2018లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో ప్రొసీడింగ్స్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కు ఒకింత ఊరట లభించింది. ఈ కేసు ప్రొసీడింగ్స్‌పై సుప్రీంకోర్టు మంగళవారంనడు తాత్కాలిక స్టే ఇచ్చింది. పరువునష్టం కేసు కొట్టివేయాలంటూ థరూర్ చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29న తోసిపుచ్చింది. దీంతో సుప్రీంకోర్టును థరూర్ ఆశ్రయించారు. న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, ఆర్.మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం తాజాగా కేసు విచారణ జరిపింది. శశిథరూర్ తరపు న్యాయవాది మొహమ్మది అలీ ఖాన్ కోర్టులో తన వాదన వినిపించారు. పరువునష్టం కేసు వేసిన బీజేపీ నేత రాజీవ్ బబ్బర్ తొలుత ఈ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కానీ, వాటిని పబ్లిష్ చేసిన మ్యాగజైన్‌ను కానీ కేసులో చేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. దీంతో క్రిమినల్ డిఫమేషన్ కేసు ప్రొసీడింగ్స్‌పై కోర్టు తాత్కాలిక స్టే విధిస్తూ, నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని బబ్బర్‌కు నోటీసు జారీ చేసింది. దీనికి ముందు, థరూర్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొట్టివేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ప్రధానమంత్రిపై 'శివలింగంపై తేలు' అని వ్యాఖ్యానించడం విచారకరమని, ప్రాథమిక ఆధారాల ప్రకారం ఆయన వ్యాఖ్యలు ప్రధానిని, బీజేపీని, ఆ పార్టీ ఆఫీసు బేరర్లు, సభ్యులను కించపరచేలా ఉన్నాయన పేర్కొంది

## అప్పట్లో కశ్మీర్ పర్యటన భయమేసింది...
### కేంద్ర మాజీ హెూం మంత్రి షిండే వెల్లడి



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీఏ హయాంలో కేంద్ర హెూం మంత్రిగా పనిచేసిన సుశీల్ కుమార్ షిండే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో జమ్ముకశ్మీర్‌లోని లాల్‌చౌక్‌ను సందర్శించేందుకు వెళ్లినప్పుడు తాను చాలా భయపడినట్టు చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. యూపీఏ హయాంలో పరిస్థితి అదయితే, ఇప్పటి తమ హయాంలో రాహుల్ గాంధీ విజయవంతంగా జమ్మూకశ్మీర్‌లో భారత్ జోడో యాత్ర సాగించారని వ్యాఖ్యానించింది. దు దశాబ్దాల తన రాజకీయ జీవితంపై 'ఫైవ్ డికేడ్స్ ఇన్ పాలిటిక్స్' అనే పుస్కకాన్ని షిండే మంగళవారంనాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2012లో కశ్మీర్ లోయలో తన పర్యటన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. "నేను హెూం మంత్రి కావడానికి ముందు విద్యావేత్త విజయ్ ధర్‌ను కలుసుకున్నాను. ఆయన సలహా అడిగాను. ఎక్కడపడితే అక్కడ తిరగవద్దని ఆయన సలహా ఇచ్చారు. లాల్ చౌక్ (శ్రీనగర్) వెళ్లి అక్కడ ప్రజలను కలుసుకోమని, దాల్ లేక్ చుట్టూ తిరగమని ఆయన చెప్పారు. ఆయన సలహా నాకు పబ్లిసిటీ ఇచ్చింది. హెూం మంత్రి ఎలాంటి భయం లేకుండా తిరుగుతున్నారని ప్రజలు అనుకున్నారు. అయితే నేను భయపడినట్టు ఎవరికి చెప్పగలను?" అని షిండే వ్యాఖ్యానించారు. అందర్నీ నవ్వించేందుకు ఈ విషయం చెప్పానని, వాస్తవానికి ఒక మాజీ పోలీసుగా ఇలా మాట్లాడకూడదని చమత్కరించారు.

## సుప్రీంకోర్టు ఆదేశించినా వెనక్కితగ్గని డాక్టర్లు..!
### డిమాండ్లు నెరవేర్చే వరకు విధుల్లోకి చేరేందుకు విముఖత..!




వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసులో విధులను బహిష్కరించిన జూనియర్ డాక్టర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 5గంటల్లోగా విధుల్లో చేరాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, డిమాండ్లు నెరవేర్చే వరకు విధుల్లో చేరబోమని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. నేటి సాయంత్రంలోగా విధుల్లో చేరాలని.. ఆ తర్వాత ఎలాంటి ప్రతికూల చర్యలు తీసుకోబోమని కోర్టు నిరసన తెలుపుతున్న రెసిడెంట్ వైద్యుల సోమవారం తెలిపింది. తిరిగి విధుల్లో చేరితే నిరసన తెలిపిన వైద్యులపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు, బదిలీలు చేపట్టబోమని బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అయితే, డిమాండ్ల నెరవేర్చకపోతే సమ్మె కొనసాగిస్తామని ఆందోళన చేపడుతున్న వైద్యుల్లో ఒకరు తెలిపారు. కోల్‌కతా పోలీస్ కమీషనర్, హెల్త్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌ను సాయంత్రం 5 గంటల్లోగా తొలగించామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని.. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో మహిళా పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ మృతదేహం లభ్యమైన కొద్ది గంటలకే జూనియర్ డాక్టర్లు ఆగస్టు 9న తమ సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మరో వైపు ఆర్థిక అవకతవకల కేసులో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ ప్రత్యేక కోర్టు మంగళవారం ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. సెక్యూరిటీ గార్డు అఫ్సర్ అలీతో పాటు ఇద్దరు సహచరులు, కాంట్రాక్టర్ వెండర్ బిప్లబ్ సిన్హా, సుమన్ హాజ్రాలకు కోర్టు ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. అవసరమైతే మళ్లీ కస్టడీని కోరుతామని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఆర్‌జీ కర్ ఎంసీహెచ్‌లో వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు వ్యతిరేకంగా నిరసనల మధ్య ఆర్థిక అవకతవకల ఆరోపణలపై సందీప్ ఘోష్‌ను సీబీఐ ఈ నెల 2న అరెస్టు చేసింది. 3న కోర్టులో హాజరుపరుచగా ఎనిమిది రోజుల సీబీఐ కస్టడీకి పంపింది.

## రాష్ట్రంలో అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ బంద్..




**ఇంఫాల్ :** మణిపూర్‌లో డ్రోణులు, మిసైల్ దాడుల నేపథ్యంలో నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర హెూం మంత్రిత్వ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలు తిరిగి 16వ తేదీన పునరిద్ధరిస్తామని ఆ దేశాల్లో స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన డ్రోణులు, మిసైల్ దాడుల వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయ్యాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కైరావన్‌బంద్ మహిళా మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. మణిపూర్ ప్రాదేశికతతోపాటు పరిపాలన సమగ్రతను కాపాడాలంటూ వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజీపీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుని తొలగించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం నిరసనకారులు ఆందోళన చేపట్టారు. అందులోభాగంగా వారంతా రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భద్రతా దళాలు నిలువరించాయి. ఆ క్రమంలో ఆందోళనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో ఆందోళనకారులపై భద్రత దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ దాడులకు నిరసనగా మణిపూర్ యూనివర్శిటీ విద్యార్థులు సైతం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. విద్యార్థుల ఆందోళనలు, నిరసనల కారణంగా మధ్య తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో కర్ఫ్యూను పోలీసులు విధించారు. దాదాపు 16 నెలల క్రితం మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల కారణంగా దాదాపు 200 మందికిపైగా ప్రజలు మరణించారు. అలాగే వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఆ తర్వాత పరిస్థితి సద్దుమణిగిందని భావిస్తున్న తరుణంలో సెప్టెంబర్ 6వ తేదీన మళ్లీ డ్రోణులు, మిసైల్ దాడుల్లో చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా చోటు చేసుకున్న హింసలో 8 మంది మరణించగా.. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర

-మొదటిపేజీ తరువాయి

గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ. 6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు.



ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా అదనపు ఆర్థిక సహాయం అందించాలన్నారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. తమ డిమాండ్‌ను నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధాని మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణంగా సహకారిస్తామని వెల్లడించారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాష్ట్రానికి తగినంత సహాయం అందించాలన్నారు. దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నేరవేరుస్తామని చెప్పారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో తమ మద్దతు కోరుతున్నామని, తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు తమ సిఫారసులు ఉపయోగపడతాయని వెల్లడించారు.

# రుణభారంతో రాష్ట్రం సతమతం

-మొదటిపేజీ తరువాయి

50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం ఈరోజు(మంగళవారం) జరిగింది. చైర్మన్, సభ్యులతో కూడిన ఈ సమావేశం కాసేపటి క్రితమే ప్రారంభమైంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా



ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు. సమాన తలసరి ఆదాయం పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు .

# మోసాలను ఎండగడుతున్నందుకే
# యూట్యూబ్ చానెళ్లపై రేవంత్ రెడ్డి అక్కసు

-మొదటిపేజీ తరువాయి

ఈ యూట్యూబ్‌లను నమ్ముకునే గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేశావు కదా..? గత ప్రభుత్వం మీద అబద్దాలు చెప్పించి అధికారంలోకి వచ్చావు కదా..? అవే యూట్యూబ్ చానెళ్లు నీ భండారాన్ని, నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాలను బయటపెడుతుంటే ఇవాళ నీవు తట్టుకోలేకపోతున్నావు. తట్టుకోలేక నీ అక్కసును యూట్యూబ్ చానెళ్లను ఎండగడుతున్నావు. నీ గురించి ప్రజలకు అర్థమైపోయింది. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానళ్ళు ఒక్కటైతయి. నీ భండారాన్ని బయట పెడుతయి జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

**ముఖ్యమంత్రికి వీళ్ల వెతలు కనిపించడం లేదా..**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్**




కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి ఆరు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అమానుషమని అన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పుకునే ముఖ్యమంత్రికి వీరి వెతలు కనిపించకపోవడం శోచనీయమని విమర్శించారు. జీతాలు చెల్లించాలని కోరుతూ సిబ్బంది ఎన్నిసార్లు నిరసనలు తెలియజేసినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా ఉండటం లేదని అన్నారు. వారి గోడును పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విషజ్వరాలు విజృంభించి రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్న సమయంలో, ఆసుపత్రుల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేయకుండా చోద్యం చూస్తున్నదని అన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం ఆసుపత్రి సిబ్బందికి శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, టీవీవీపీ ఆసుపత్రుల్లో పని చేస్తున్న సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## అరికెపూడి గాంధీకి పీఏసీ ఛైర్మన్ ఇవ్వడం దుర్మార్గం..

**హైదరాబాద్:** ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) ఛైర్మన్ పదవి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇచ్చే సంప్రదాయం అనాదిగా వస్తోందని ఆయన చెప్పారు. అలాంటిది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఏ విధంగా ఇస్తారని వేముల ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపకూడదనే



దురుద్దేశంతోనే పదవిని గాంధీకి కట్టబెట్టినట్లు మాజీ మంత్రి ఆరోపించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడం రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే దీన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా కేటాయిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి వేముల నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.." పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వడం సంప్రదాయం. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం దుర్మార్గం. ప్రభుత్వ లోపాలు ప్రజలకు తెలియకూడదనే ప్రతిపక్షానికి పదవి ఇవ్వలేదు. ఎన్నికల విధానంలో జరగాల్సిన పీఏసీ ఏర్పాటు సెలక్షన్ ప్రాసెస్‌లో జరిగింది. మా పార్టీ నేత హరీశ్ రావు నామినేషన్ వేస్తే తిరస్కరించారు. ఆ పదవి కోసం నాలుగు నామినేషన్లు వచ్చినా ఎన్నికలు ఎందుకు జరగలేదు. శాసనసభ సంప్రదాయాలు తుంగలో తొక్కారు. అరికెపూడి గాంధీ.. కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం ప్రపంచమంతా చూసింది. ఆయన కాంగ్రెస్‌లో చేరిన వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో వచ్చినప్పుడు గాంధీ ఎందుకు ఖండించలేదు. పార్టీ మారిన నేతకు పీఏసీ ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారు. లోక్ సభలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ను పీఏసీ ఛైర్మన్‌గా నియమించారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక రాజ్యాంగం తెలంగాణలో మరో రాజ్యాంగం ఉందా?. రాజ్యాంగాన్ని కాపాడుతానంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ దీనికి సమాధానం చెప్పాలి. అనర్హత వేటు వేయాలని మేము ఇచ్చిన పిటిషన్ స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉంది. పెండింగ్‌లో ఉండగా ఆయనకు పదవి ఎలా ఇచ్చారు. నాకేంటి సిగ్గు అన్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ఉంది. పీఏసీలో హరీశ రావు ఉంటే మీకు భయమెందుకు?. గాంధీని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారు" అని అన్నారు.

## ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ :** బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన అందించాల్సింది పోయి.. వారి జీవితాలపైకి బుల్డోజర్లను పంపుతున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల




జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాయకష్టం చేసి, పస్తులుండి సంపాదించుకున్న ఆస్తిని నేలపాలు చేసిన రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ నిప్పులు చెరిగారు. నాడు వేదాలు వల్లించినందుకు మా నాలుకలను కోశారు.. శ్లోకాలను విన్నందుకు మా చెవుల్లో సీసం పోశారు.. తపస్సు చేసినందుకు మా శంభూకుడి తల నరికారు.. విశ్వాంతరాలను శోధించాలనుకొన్న మా రోహిత్ వేములను ఉరి వేశారు.. గుర్రాలనెక్కినందుకు, మీసాలు పెంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.. చదువుకుందామని గురుకులాలకొస్తే మా మట్టి దేహాలనుండి వాసనొస్తుందని ద్వేషిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. నేడు.. పొట్టచేతబట్టుకొని పట్నమొచ్చి పస్తులుండి, పిల్లలను చదివించుకుందమంటే మా గుడిసెలను కూలగొట్టి చివరికి మా బిడ్డల పుస్తకాలను కూడా ధ్వంసం చేస్తున్నరు అని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో.. జ్ఞానం నశించాలి.. అజ్ఞానం వర్ధిల్లాలి.. అమరులు ఒక కల.. తెలంగాణ ఒక వధ్యశిల.. ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి.. బంగళాల్లో సేదదీరుతున్న రేవంతన్న %-% భట్టన్నలు మాత్రం వర్ధిల్లాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరగా ప్రతీకార పాలన జిందాబాద్ అంటూ తన ట్వీట్‌ను ఆర్ఎస్పీ

## పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం విధించలేం

-మొదటిపేజీ తరువాయి

పిటిషనర్ కోర్టు ధిక్కార ఆధారాలు చూపలేకపోయారని తెలిపింది. నిమజ్జనం చివరి సమయంలో ధిక్కార పిటిషన్ సరికాదని హైకోర్టు పేర్కొంది. అలాగే, హైడ్రాను ప్రతివాదిగా చేర్చలేమని హైకోర్టు స్పష్టం చేసింది. గత ఆదేశాల సమయంలో హైడ్రా లేదని తెలిపింది. అలాంటప్పుడు ప్రతివాదిగా ఎలా చేర్చుతామని ప్రశ్నించింది. పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక ఆదేశాల కోసం అవసరమైతే పిటిషనర్ రిట్ దాఖలు చేయవచ్చునని సూచించింది.

## మూడు నెలల్లో బీసీ కుల గణన చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నాగుల శ్రీనివాస్ యాదవ్. ఈ క్రమంలో పిటిషనర్ వాదనలకు సానుకూలంగా స్పందించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చింది. మూడు నెలల్లో బీసీ కుల గణన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ నివేదికను కోర్టుకు సమర్పించాలని కోరింది. సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడనే. తెలంగాణలో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనేదే దానిపై చర్చ జోరుగా జరుగుతోంది. ఇప్పటికే సర్పంచుల పదవి కాలం ముగిసిన ఇంకా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అప్డేట్ ను ప్రభుత్వం ప్రకటించలేదు. కాగా కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా పలువురు కీలక నేతలు ఇప్పటికే ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే, స్థానిక సంస్థలు ఎన్నికలు వెంటనే జరపాలని ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వానికి ఒత్తిడి వస్తోంది. అయితే, దసరా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా హైకోర్టు కూడా బీసీ కులగణనపై ఆదేశాలు ఇవ్వడంతో దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు ముప్పు.కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు తలనొప్పిగా మారాయనే చెప్పాలి. ఇందుకు ప్రధాన కారణం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో స్థానికంగా కాంగ్రెస్ కు వ్యతిరేకత మొదలైంది. సెప్టెంబర్ నెలలో సగంలోకి వచ్చిన ఇంకా రైతు భరోసా- రైతు బంధునిధులను ఇంకా విడుదల చేయకపోవడంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతోంది. అలాగే రైతు రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ చెప్పుకున్నారు.. వాస్తవానికి వస్తే గ్రామాల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదనే చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యతిరేకతతో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికకు వెళ్తే పెద్ద దెబ్బ తగిలేలా కనిపిస్తోందని కాంగ్రెస్ అధిష్టానానికి నేతలు చెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## 499మందిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు: ఎమ్మెల్యే కేటీఆర్..



**హైదరాబాద్:** స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ల అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణే నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

## భద్రాచలం వద్ద 47 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

**48 అడుగులకు చేరుకోగానే రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్న అధికారులు**

**ఉదయం ఏడున్నరకు 43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం**

**ఉదయం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసిన అధికారులు**




భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం అంతకంతకు ఎక్కువవుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద ఉధృతి వేగంగా పెరుగుతోంది. దీంతో భద్రాచలం వద్ద నీటిమట్టం 47 అడుగులు దాటింది. సాయంత్రానికి 48 అడుగులకు చేరుకుంటుందని భావిస్తున్న అధికారులు... అప్పుడు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. ఈరోజు ఉదయం ఏడున్నర గంటలకు గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో వరద నీరు పెరుగుతుండటంతో సాయంత్రానికే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే పరిస్థితి కనిపిస్తోంది. నిన్న ఉదయం నుంచి గోదావరి నీటిమట్టం 20 అడుగులకు పైగా పెరిగింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద కారణంగా గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జలవనరుల శాఖ అధికారులు వెల్లడించారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో పాటు దిగువ ప్రాంతంలో ఉన్న శబరి ఉపనది పోటెత్తడంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ముంపు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# గిరిజన బిడ్డలకు నేషనల్ అఖండ నంది అవార్డులు







**ఆదివాసి కళా ప్రదర్శనలకు దక్కిన గౌరవం**

**కాత్లే శ్రీధర్, సోయం నరేష్ లకు అఖండ నేషనల్ నంది అవార్డులు**

**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** ఆదివాసి కళాకారులకు అఖండ నంది అవార్డులు వచ్చాయి. వారు ప్రదర్శిస్తున్న ఆదివాసి కళలకు గౌరవం దక్కింది. ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్, కార్యదర్శి కాత్లే ఆనంద్, గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామానికి చెందిన సోయం నరేష్ లకు అఖండ నేషనల్ నంది అవార్డులు దక్కాయి. సోమవారం హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో మోర్డ్ ఫౌండేషన్ వారు ఈ అవార్డులను వారికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన ఆదివాసి కళాకారులు మాట్లాడుతూ... తాము చేసిన ఆదివాసి కళలకు ప్రదర్శనకు గౌరవం దక్కిందన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తున్న మోర్డ్ ఫండేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, వంశీ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని మండలంలోని ప్రజలు ప్రశంసించారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాలు జరుపుకోవాలని





**నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి:**

**జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ కమిటీ మెంబర్లు, గణేశ్ మండపాల నిర్వాహకులు, సంబంధిత అధికారులతో వినాయక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి, కమిటీ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా పాలనాధికారి దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. జిల్లాలోని తిలక్ నగర్, క్రాంతి నగర్, మహాలక్ష్మి వాడ, తదితర చోట్ల రోడ్లు సరిగా లేవని, తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని, పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి వదంతులను నమ్మవద్దని, గణేష్ ఉత్సవాల వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీసీ కెమెరా నిఘా ఉండేలా చూడాలని, గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. వినాయక చౌక్ నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే దారిలో ఉన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు సంబంధించి అధికారులను నియమించడం జరిగిందనీ అన్నారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, అర్డియార్ వినోద్ కుమార్, తహసిల్దార్, విద్యుత్, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, గణేశ్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది అవగాహనపై కమిషనర్ సమీక్ష



**సిద్దిపేట :** షీటీమ్ భరోసా సెంటర్ సిబ్బందికి..నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, సమీక్ష నిర్వహించారు.పిల్లల మహిళల రక్షణకు పెద్దపీట వేయాలిట్స్నాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి. హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి నాయక మండపాలపై ఉదయం సాయంత్రం ప్రత్యేక నిఘా నిఘా పెట్టి ఇవిటిజింగ్ జరగకుండా చూడాలి.మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీటీమ్, భరోసా, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ ఎస్ఓపి ప్రకారం విధులు నిర్వహించాలి, మహిళలకు, ఆడపిల్లలకు షీ టీం రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అంధాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

## యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం

**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత-సురేష్**

**జగిత్యాల :** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యావత్ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం అనిజిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ అన్నారు..జగిత్యాల రూరల్ మండల మోరపెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమే విగ్రహానికిజిల్లా పరిషత్ తోలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూభూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎదురించి కొట్లాడిన చాకలి ఐలమ్మ ధీరత్వం మహిళలందరికీ స్ఫూర్తి దాయకం అని తెలిపారు..బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా ఆమే జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు

## వరద బాధితుల కు అండగా ఆశ్రయ సేవా సొసైటీ






**వాస్తవ నేస్తం,బోనకల్:** ఇటీవల కురిసిన వర్షాలకు మున్నేరు పక్కన నివచించే ప్రజల ఇండ్ల లోనికి నీరు చేరి, వారి జీవన విధానం స్తంభించిన నేపథ్యం ఆశ్రయ సేవా వారికి అండగా తమ వంతు బాధ్యత గా దంసలాపురం కాలనీ లో ఉండేటు వంటి ప్రజలకి నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది.సంస్థ చైర్మన్ ఇరుగు నవీన్ మాట్లాడుతూ, మున్నేరు దాటికి అనేక మంది కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని, ఎవరు కూడ అధైర్య పడకూడదు అని, వారికి తమ సంస్థ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ వరద బాధితుల ను ఆదుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమ%శీ% లో సంస్థ ప్రతినిధులు, కటకం రత్నాకర్, షేక్ యాసిన్, ముత్తారపు సందీప్, చాపల మదుగు రాకేష్, బాలమర్తి కోటి, ఇరుగు కిరణ్, మహేష్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**వాస్తవ నేస్తం,పలిమెల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ పలిమెల మండలంలోని మూడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరములను వైద్య ఆరోగ్య సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు, చిన్నపిల్లల ఇమ్యునైజేషన్ రోగ నిరోధక టీకాలు వేయడం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం వైద్య కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

## పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**వాస్తవం నేస్తం,కోటగిరి:** పొతంగల్ మండలంలోని జల్లపల్లి ఫారం ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ముఖ్య అతిథులకు సన్మాన గ్రహీతలకు పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్రాంతి ఉపాధ్యాయులు సాంబార్ శంకర్ రావు గురువుకు పూర్వ విద్యార్థులందరూ కలిసి ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. అనంతరం కోటగిరి మండలం మాజీ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయులు శంకర్రావు కు అఫ్రిన్ బేగం బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి సిల్వర్ మెడల్ సాధించినందుకు ఘనంగా సన్మానించారు అలాగే స్వయంకృషితో గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న గ్రామ యువకులకు సైతం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తదనంతరం ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులు కామెడీ న్యూస్ జోక్స్ ఉపన్యాసాలు పాటలు సంస్కృతిక నృత్యాలు చేసిన వారికి బహుమతులు అందజేశారు.

## బ్లూ భీమ్ యూత్ గణేష్‌ను దర్శించుకున్న తహసిల్దార్,ఎంపీడీవో



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆధ్యాత్మికంలో ఉంటూ విద్యలో వ్యాపారంలో ఎంచుకున్న అన్ని రంగాల్లో మంచి జరగాలని తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శేఖర్ లు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని బ్లూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని మంగళవారం వారు దర్శించుకున్నారు. అనంతరం బ్లూ భీమ్ యూత్ సభ్యులు తహసిల్దార్, ఎంపీడీవోలకు శాలువాలతో సత్కరించారు. యూత్ సభ్యులతో వారు మాట్లాడుతూ నిమజ్జనం చేసే రోజు మండలంలోని ప్రతి గణేష్ మండలి వాళ్ళు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నిమర్జనం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నిమర్జనం చేసే స్థలాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. ఎంపీడీవో ఎమ్మార్వోలతో పాటు మాజీ ఎంపీటీసీ ఎలుగు చంటి, బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ ప్రధాన కార్యదర్శి గంగన్న, సభ్యులు సంజీవ్, సతీష్ అఖిలేష్, ప్రశాంత్,అశోక్ అజయ్ శివమణి, సందీప్, రాజు, జైపాల్, ఉపేందర్, వినయ్, తరుణ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com